# India supplies next batch of humanitarian assistance to Afghanistan

January 01, 2022

## ఆఫ్ఘనిస్థాన్‌కు తదుపరి విడత మానవతా సహాయాన్ని అందించిన భారత్

జనవరి 01, 2022

ఆఫ్ఘనిస్థాన్‌కు 5,00,000 కోవిడ్ వ్యాక్సిన్ (కోవాక్సిన్) డోసులతో కూడిన తదుపరి విడత మానవతా సహాయాన్ని భారత్ నేడు అందించింది. ఈ సరఫరాలు కాబూల్‌లోని ఇందిరా గాంధీ హాస్పిటల్‌కు అందజేయబడ్డాయి.

రానున్న వారాల్లో మరో విడత అదనంగా 5,00,000 డోసులు సరఫరా చేయబడతాయి.

ఆఫ్ఘన్ ప్రజలకు తిండి గింజలు, 10 లక్షల డోసుల కోవిడ్ వ్యాక్సిన్ అలాగే ప్రాణాలను కాపాడే అత్యవసర ఔషధాలతో కూడిన మానవతా సహాయాన్ని అందించేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఈ నెలలో అంతక్రితం, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ద్వారా ఆఫ్ఘనిస్థాన్‌కు భారత్ 1.6 టన్నుల వైద్య సరఫరాల సహాయాన్ని అందజేసింది. రానున్న వారాల్లో, గోధుమలు అలాగే మిగిలిన వైద్య సహాయాన్ని కూడా అందించేందుకు మేము చర్యలు చేపట్టనున్నాము. ఈ నేపథ్యంలో, రవాణాకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేయడం కోసం ఐక్యరాజ్యసమితి (యూఎన్) ఏజెన్సీలు ఇంకా ఇతరత్రా వాటితో మేము సంప్రదింపులు జరుపుతున్నాము.

న్యూఢిల్లీ
జనవరి 01, 2022

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.